




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మార్చి 6, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# యుద్ధ బీభత్సం

అమెరికాకు చెందిన చమురు నౌకపై ఇరాన్ మెరుపు దాడి

నౌక పూర్తిగా మంటల్లో చిక్కిందని పేర్కొన్న ఇరాన్ ప్రభుత్వ వర్గాల

ఇరాక్, కువైట్‌ల్లో కూడా రెండు చమురు నౌకలపై దాడి!

యూఏఈ, అజర్‌బైజాన్, దోహాపై బాంబులు, డ్రోన్లు





## జగన్ జీతం తీసుకోవడం లేదు

వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరు కాకపోవడంపై అయ్యన్నపాత్రుడు అసహనం

గవర్నర్ ప్రసంగం రోజున సభలో కాసేపు ఉన్నంత మాత్రాన అది పూర్తి హాజరు కాదని వ్యాఖ్య

వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం సాధ్యం కాదన్న స్పీకర్

2లో

## సింఘ్వీ, వేం ఎన్నిక ఏకగ్రీవమే!



- సంఖ్యాబలం లేక రాజ్యసభ పోటీలో నిలవని ప్రతిపక్ష బీఆర్ఎస్
- ఎమ్మెల్యేలెవరూ బలపరచకుండానే స్వతంత్ర అభ్యర్థిగా ఒకరి నామినేషన్
- నేడు స్క్రూటినీలో తిరస్కరణకు గురవుతుందన్న అసెంబ్లీ వర్గాలు
- సీఎం సమక్షంలో నామినేషన్లు వేసిన సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి.. ఎన్నిక లాంఛనమే

హైదరాబాద్: తెలంగాణ నుంచి రాజ్యసభకు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. కాంగ్రెస్ పార్టీ వారిద్దరినీ రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపిక చేయగా గురువారం శాసనసభ ప్రాంగణంలో ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. తగినంత సంఖ్యాబలం లేనందున బీఆర్ఎస్ రాజ్యసభ ఎన్నికల బరిలో ఎవరినీ పోటీకి నిలపలేదు. సాయి అనే వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినప్పటికీ 10 మంది ఎమ్మెల్యేలు బలపరచాలనే నిబంధనను పాటించని కారణంగా ఆయన అభ్యర్థిత్వం శుక్రవారం

- మిగతా 2వ పేజీలో




## రాజ్యసభకు నితీశ్ నామినేషన్

బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ కూడా

బిహార్‌లో మొత్తం ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు

సీఎం పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నితీశ్ ప్రకటన

కొత్త ప్రభుత్వానికి తన సహకారం ఉంటుందని వెల్లడి



## జనాభా నియంత్రణ కాదు.. ఇప్పుడు నిర్వహణే ముఖ్యం

- ఒకరు వద్దు.. ముగ్గురు ముద్దు.. మారిన పరిస్థితులకు తగ్గట్టు కొత్త నినాదం
- రాష్ట్రంలో ఫెర్టిలిటీ రేటు 1.5కి పడిపోవడం భవిష్యత్తుకు ప్రమాదకరమని వెల్లడి
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' అందిస్తామని ప్రకటన
- తెలుగు జాతి శక్తిమంతంగా ఉండాలంటే జనాభా 5 కోట్లకు తగ్గకూడదని ఉద్ఘాటన

గతంలో జనాభా పెరిగితే ఏమవుతుందో అని ఆందోళన చెందాను. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల రీత్యా విధానాలు మార్చుకున్నాం... అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి అసెంబ్లీ వేదికగా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ ప్రకటనపై జరిగిన చర్చలో సీఎం

- మిగతా 2వ పేజీలో



### విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు: కేటీఆర్

బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్

ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని నిరూపించామన్న కేటీఆర్


సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్


## ఏపీలో నేటి నుంచి పదో తరగతి హాల్ టికెట్ల జారీ

నేడు ఉదయం 11 గంటలకు పదో తరగతి హాల్ టికెట్ల విడుదల

మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న పబ్లిక్ పరీక్షలు

వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు





## డిజిటల్ జనగణనకు శ్రీకారం

దేశ చరిత్రలో తొలిసారి పూర్తిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కలు

యాప్‌లు, పోర్టల్స్, మస్కట్‌లను ఆవిష్కరించిన కేంద్ర హోం మంత్రి షా

ఇంటింటి సర్వేకు సుమారు 30 లక్షల మంది సిబ్బంది రంగంలోకి

16 భాషల్లో స్వీయ నమోదు సౌకర్యం కల్పించిన కేంద్రం

రెండు దశల్లో జనగణన నిర్వహణకు కార్యాచరణ

2027 మార్చి ఒకటిని ప్రామాణిక తేదీగా నిర్ణయం



# జర్నలిస్టుల సంక్షేమలకు ప్రభుత్వం ముందుకు రావాలి

**జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తా**
**సమస్యల పరిష్కారం పై నిరంతర పోరాటం**
**జర్నలిస్టులతోటే రాజకీయంగా ఎదిగా**
**కాప్రా ప్రెస్ క్లబ్ పదవీ ప్రమాణ స్వీకారం**











కాప్రా, వార్త మిర్రర్, మార్చి 05 : జర్నలిస్టు సంక్షేమం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎల్లవేళలా తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. గురువారం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కమ్యూనిటీ హాల్లో కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో ఉంటానని, సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలని సూచించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ జర్నలిస్టులతో ఉద్యమ కాలం నుంచి మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చర్లపల్లి మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి మాట్లాడుతూ జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులకు కష్టసుఖాల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి మాట్లాడుతూ జర్నలిస్టులు గత దశాబ్దకాలంగా తాను చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రచారం కల్పించి తన ఉన్నతికి ఎంతో దోహదం చేశారని ప్రశంసించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కాప్రా జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. జర్నలిస్టులో సహకారంతోనే తాను రాజకీయంగా ప్రత్యేక గుర్తింపును పొందానని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగ్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి, టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుగొండ సతీష్ బాబు, బిజెపి డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్యారెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు అంబటి వెంకటాచలం, కనుకుల రజనీకాంత్ రెడ్డి, జీవీఎన్ రావు, సుడుగు మహేందర్ రెడ్డి, బిజెపి హెచ్.బి కాలనీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్, సంపత్ రావు, రేగొండ వెంకులు, బిఆర్ఎస్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మురళి పంతులు, బిఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్, బిఆర్ఎస్ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ కరిపే, బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకురాలు షేర్ మణమ్మ, బిఆర్ఎస్ నాయకులు గోగికర్ శివకుమార్, ఎస్ఎ. రహీం, రేగళ్ల సతీష్ రెడ్డి, శివసేన రాష్ట్ర కార్యదర్శి పూస శ్రీనివాస్, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్, బిఆర్ఎస్ నాయకులు సుంకర సుశీల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు గంప కృష్ణ గుప్తా, రేబెల్లి శ్రీనివాస్ గుప్తా, తిరుమల నగర్ కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మహాత్మా గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ మాజీ పారా మిలిటరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర సైదయ్య గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో....భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి కె. చిరంజీవి, కోశాధికారి సిహెచ్ వి. రామరాజు, ఉపాధ్యక్షులు బివి పుల్లారావు, కె. హనుమయ్య, సంయుక్త కార్యదర్శులు ఎన్. సదాలక్ష్మి, టి శ్రీనివాస్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్. అశోక్ రెడ్డి, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ జి వెంకట్ రెడ్డి, సలహాదారులు వి. శేఖర్, వి. శ్రీరాములు, బి. శ్రీనివాస్ గుప్తా, ఎన్.జి. బాల గంగాధర్ రావు, పి. శివప్రసాద్, ఎన్. సురేందర్, కాలనీ నాయకులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

**గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం...**

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీని ఘనంగా సన్మానించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షులు గున్నా రాజేందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి యానాల ప్రభాకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. మధు, ప్రభాకర్ తదితరులు హాజరై ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.

**ఘనంగా పదవీ ప్రమాణ స్వీకారం ....**

కాప్రా ప్రెస్ క్లబ్ కార్యవర్గంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులుగా మెరుగు చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కోశాధికారి రామచంద్రమూర్తి, కార్యవర్గ సభ్యులుగా గంగి కృష్ణ, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పటేల్ నరసింహ, యాట రాజు, వెంకటాపురం రవి, రామకృష్ణ, శ్రీహరి, రవి యాదవ్, వాసు, ఎండి. రియాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరుగుల వరదతో ఫైనల్లోకి

ముంబై: టి20 వరల్డ్ కప్‌ను నిలబెట్టుకునే ప్రయత్నంలో భారత జట్టు ఒకే ఒక్క అడుగు దూరంలో నిలిచింది. వరుసగా రెండోసారి మన టీమ్ తుది పోరుకు అర్హత సాధించింది. గురువారం వాంఖెడే మైదానంలో హోరాహోరీగా సాగిన రెండో సెమీఫైనల్ సమరంలో 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి భారత్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ ఫీల్డింగ్ ఎంచుకోగా, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది.'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సంజు సామ్సన్ (42 బంతుల్లో 89; 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా... శివమ్ దూబే (25 బంతుల్లో 43; 1 ఫోర్, 4 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (18 బంతుల్లో 39; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక పరుగులు సాధించారు. అనంతరం ఇంగ్లండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేసి ఓడిపోయింది. జాకబ్ బెతెల్ (48 బంతుల్లో 105; 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) సెంచరీతో పోరాడినా జట్టుకు ఓటమి తప్పలేదు. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతుంది. భారత్, కివీస్ మధ్య టి20 వరల్డ్ కప్ ఫైనల్ జరగడం ఇదే తొలిసారి.



ఓపెనర్ అభిషేక్ శర్మ (9) మరోసారి విఫలమైనా... సామ్సన్, ఇషాన్ భాగస్వామ్యంతో భారత్ దూసుకుపోయింది. ఆర్చర్ తొలి ఓవర్లో వరుసగా 4, 6 కొట్టిన సామ్సన్ అతని రెండో ఓవర్లో కూడా 2 ఫోర్లు, సిక్స్ బాదాడు. మరోవైపు ఇషాన్ కూడా మూడు ఫోర్లు కొట్టడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 67 పరుగులకు చేరింది. డాసన్ ఓవర్లో భారీ సిక్స్‌తో 26 బంతుల్లో సామ్సన్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకోగా, స్యామ్ కరన్ ఓవర్లో ఇద్దరూ కలిసి 20 పరుగులు రాబట్టారు. రెండో వికెట్‌కు 45 బంతుల్లో 97 పరుగులు జోడించిన తర్వాత ఎట్టకేలకు ఇషాన్‌ను రషీద్ అవుట్ చేశాడు. అయితే స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కొనే వ్యూహంతో బ్యాటింగ్‌లో ముందుగా దూబేను పంపిన భారత్ ఫలితం రాబట్టింది. రషీద్ ఓవర్లో 2 భారీ సిక్స్‌లతో అతను చెలరేగాడు. ఆ తర్వాత ఆర్చర్ ఓవర్లో మరో రెండు సిక్స్‌లు బాదిన సామ్సన్ మరింత దూకుడుగా ఆడే ప్రయత్నంలో వెనుదిరిగాడు. సూర్యకుమార్ (11) ఎక్కువసేపు నిలవలేకపోగా, ఒవర్టన్ ఓవర్లో హార్దిక్ పాండ్యా (12 బంతుల్లో 27; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మూడు ఫోర్లు కొట్టాడు. ఆర్చర్ వేసిన 19వ ఓవర్లో తిలక్ వర్మ (7 బంతుల్లో 21; 3 సిక్స్‌లు) ఏకంగా మూడు భారీ సిక్సర్లతో రెచ్చిపోయాడు. 20వ ఓవర్లో పాండ్యా మరో 2 సిక్స్‌లు కొట్టడంతో స్కోరు 250 దాటింది. ఆఖరి 5 ఓవర్లలో భారత్ 76 పరుగులు సాధించడం విశేషం. భారీ లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ ఆరంభంలోనే ఫిల్ సాల్ట్ (5) వికెట్ కోల్పోయింది. జోస్ బట్లర్ (17 బంతుల్లో 25; 4 ఫోర్లు, 1 సిక్స్), హ్యారీ బ్రూక్ (7), టామ్ బాంటన్ (17) కూడా ఎక్కువసేపు నిలవలేకపోయారు. అయితే బెతెల్ మాత్రం పోరాటపటిమ కనబర్చాడు. బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన అతను వరుణ్ చక్రవర్తి ఓవర్లో వరుసగా 6, 6, 6 బాదడం విశేషం.





## సంస్థాన్ నారాయణపురం మండల ఫోటో గ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా గంగపురం సాయి గౌడ్,**
**ప్రధాన కార్యదర్శి గా మందుగుల సాయికిరణ్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఫోటో &వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా గంగాపురం సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మందుగుల సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా ఉదావత్ దినేష్, కోశాధికారిగా నీళ్ల శివ,ప్రచార కార్యదర్శిగా నూతి సైదులు, సహాయ కార్యదర్శిగా నీళ్ల కిరణ్,చిలివేర్ శేఖర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పాలకుర్ల యాదయ్య గౌడ్ (సూర్య) ఎస్కే పాషా, కొండ శ్రీకాంత్, ఓరుగంటి లింగస్వామి,అలాగే ఫోటో గ్రాఫర్స్ నీళ్ల రాజు గౌడ్,చిలివేరు సాయిబాబా,వంగరి సాయి,బొంగు మధు,మొగిలిపాక రఘుపతి తదితరులు పాల్గొన్నారు



**స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాల**

## విద్యార్థుల విద్యా విహారయాత్ర

**గీతం (డ్రీమ్ టు బి) యూనివర్సిటీని సందర్శించిన విద్యార్థులు**

**ఈ విద్యాయాత్ర విద్యార్థినులకు జ్ఞానవర్ధకమైన స్ఫూర్తిదాయకమైన అనుభవంగా నిలిచింది.!**

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు గీతం (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ), హైదరాబాద్‌కు నిర్వహించిన విద్యా విహార యాత్ర ఈ సందర్భంగా విద్యార్థినులు విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని సందర్శించి, అధ్యాప కులతో పరస్పర సంభాషణ జరుపుతూ ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన పొం దారు. ఆధునిక వసతులు, సాంకేతిక సదుపాయాలు మరియు విద్యా వాతావరణాన్ని తెలుసుకునే విలువైన అవకాశం వారికి లభించింది. ఈ విద్యా యాత్ర విద్యార్థినులకు జ్ఞానవర్ధకమైన మరియు స్ఫూర్తిదాయకమైన అనుభవంగా నిలిచింది అన్నారు



**కూతురు ప్రియాంక వివాహానికి హాజరుకావాలని**
**తీన్మార్ మల్లన్నకు శుభలేఖ అందించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి శికిలమెట్ల సతీష్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి, ప్రముఖ రియాల్టర్ సికిలమెట్ల సతీష్- అరుణ ల కూతురు ప్రియాంక- కిరణ్ కుమార్ ల వివాహం హయత్ నగర్ మునగనూరు శ్రీ మల్లికార్జున గార్డెన్స్ లో జరుగు వివాహానికి హాజరుకావాలని, నూతన వధూవరులను ఆశీర్వదించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్నకు వివాహ శుభలేఖను అందించిన సికిలమెట్ల సతీష్

## విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు: కేటీఆర్

విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూసీ పరివాహక ప్రాంతంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామని గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ రూ.16 వేల కోట్లతోనే ఆ పనులు చేయవచ్చని అన్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా గంగపురం సాయి గౌడ్,ప్రధాన కార్యదర్శి గా మందుగుల సాయికిరణ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఫోటో &వీడియో గ్రాఫర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్ను కోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా గంగా పురం సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మందుగుల సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా ఉదావత్ దినేష్, కోశాధికారిగా నీళ్ల శివ,ప్రచార కార్యదర్శిగా నూతి సైదులు, సహాయ కార్యదర్శిగా నీళ్ల కిరణ్,చిలివేర్ శేఖర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పాలకుర్ల యాదయ్య గౌడ్ (సూర్య) ఎస్కే పాషా, కొండ శ్రీకాంత్, ఓరుగంటి లింగస్వామి,అలాగే ఫోటో గ్రాఫర్స్ నీళ్ల రాజు గౌడ్,చిలివేరు సాయిబాబా,వంగరి సాయి, బొంగు మధు,మొగిలిపాక రఘుపతి తదితరులు పాల్గొన్నారు



## కీ"శే కొండూరు శ్రీరాములు గుప్తా ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న - స్నేహ యూత్ సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండలం సేరి గూడెం వాస్తవ్యులు హయత్ నగర్ ప్రముఖ వ్యాపారవేత్త కొండూరు భాస్కర్ గుప్తా తండ్రి కీ"శే కొండూరు శ్రీరాములు గుప్తా ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన స్నేహ యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, డాక్టర్ మారగోని వెంకటేష్ గౌడ్, రాసమల్ల గణేష్, కాటమయ్య గుడి మాజీ చైర్మన్ రాపర్తి కరుణాకర్ గౌడ్, జక్కడి సుదర్శన్ రెడ్డి, పోలోజు మధుసూదన్, పేరా శేఖర్, మందుగుల శ్రీనివాస్ తదితరులు శ్రీరాములు గుప్తా ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు



## 2రెండు సౌండ్ సిస్టమ్ బాక్సులను బహుకరించిన ఉపాధ్యాయులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 5జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ నందు పనిచేయుచున్న ఉపాధ్యాయులందరూ జాతీయ పండగలకు , పాఠశాల లో నిర్వహించే కార్యక్రమాలకు మైకు సెట్ కు సంబంధించి 10వేలు విలువచేసే 2రెండు సౌండ్ సిస్టమ్ బాక్సులను స్థానిక గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ చేతుల మీదుగా పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి గుర్రం భావన మహేందర్, జక్కుల చంద్రశేఖర్, మహేందర్ గౌడ్, ముత్యంరెడ్డి, జక్కుల రాజేంద్ర ప్రసాద్, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, ఉపాధ్యాయులు శంకరయ్య సత్యనారాయణ సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, వేణుగోపాల్ సురేష్, పుష్పలత, భవాని, శైలజ వంశీధర్ రావు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్ ..

మాదాపూర్ వార్త మిర్రర్ : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంచార్జీ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా డివిజన్‌లోని పార్టీ బలోపేతం, పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,బిక్షపతి ముదిరాజ్ , రాహుల్ , నీలేష్, అఖిల్, శ్రీకాంత్, బంటీ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన - డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తుర్కాపురం గ్రామానికి చెందిన చిలుకల కేతమ్మ- నరసింహ వారి చిన్న కుమారుడు సాయి కిరణ్ యాదవ్ -సంధ్య గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు, అనాజిపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్ తదితరులు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## భూపాతిపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వీడ్కోలు సమావేశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 5

జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు విద్యార్థులకు 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని తరగతి ఉపాధ్యాయులు వేణు గోపాల్, వంశీధర్ రావు ల పర్యవేక్షణ లో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశం లో సర్పంచ్ గుర్రం భావన, గుర్రం మహేందర్ మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి లో మంచి మార్కులు పొందేలా కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. సమావేశం లో పాల్గొన్న నాయకులు మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్, పాక్స్ మాజీ చైర్మన్ ముత్యంరెడ్డి,మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జక్కుల రాజేంద్ర ప్రసాద్ ,గుర్రం మహేందర్ మరియు ఉపాధ్యాయులు శంకరయ్య, సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, వేణుగోపాల్, సురేష్ పుష్పలత, భవానీ, శైలజ, సరోజన, వంశీధర్ రావు, కమారుద్దీన్ తదితరులు మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి, ముమ్ముందు రానున్న కాలేజీ చదువులు ట్రిపుల్ ఐటీ, ఎడ్యుకేషనల్ ట్రస్టుల్లో, కార్పొరేట్ కాలేజీల్లో సీట్స్ సాధించి



పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చివరగా 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు అందరికీ వారికి బోధించిన అంశాలను గుర్తు చేసుకునే విధంగా ఉండే మెమెంటో లతో ఘనంగా సన్మానించారు.

## గ్రామాల అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది.

### - రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ ఫిబ్రవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండలం కాల్వ తండాలో సీసీ రోడ్లను బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం బీజేపీ పార్టీ కట్టుబడి పని చేస్తోందని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా గ్రామాలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కాల్వ తండాలో ఇప్పటి వరకు సీసీ రోడ్లు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను గుర్తించి పాలమూరు ఎంపీ డీకే అరుణ సహకారంతో తండాలో సీసీ రోడ్ల పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఇప్పటి వరకు తండా ప్రజల సమస్యలను ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలను మరిచిపోయిన పార్టీలు ఉన్నాయని అన్నారు. ప్రజల సంక్షేమం మరియు గ్రామాల అభివృద్ధి కోసం బీజేపీ పార్టీ నిరంతరం పని చేస్తుందని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం తండావాసులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ పాఠశాలలో( ఎస్.ఎల్.సి) విద్యార్థుల నేతృత్వంలోని సమావేశాలు

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మార్చి 5 జగిత్యాల పట్టణంలో నారాయణ పాఠశాలలో గురువారం విద్యార్థుల నేతృత్వంలో నైపుణ్యత సమావేశాలు (ఎస్ ఎల్ సి) ఘనంగా జరిగాయి. విద్యార్థుల తల్లిదండ్రుల ఎదుట ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు వారు నేర్చుకున్న , పాటించే వాటిని వారి యొక్క ప్రతిభను ప్రదర్శించడంలో విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. విద్యార్థుల నైపుణ్యత ప్రదర్శన అనేవి విద్యార్థులు తమ విద్యా పురోగతి, పోర్ట్‌ఫోలియో, లక్ష్యాలను తల్లిదండ్రులకు నేరుగా ప్రదర్శించడం ద్వారా వారి అభ్యాసంపై యాజమాన్యాన్ని తీసుకునే సమావేశాలు, ఉపాధ్యాయులు సహాయకులుగా వ్యవహరిస్తారు. సాంప్రదాయ తల్లిదండ్రుల-ఉపాధ్యాయ సమావేశాల మాదిరిగా కాకుండా, విద్యార్థి నాయకత్వం వహిస్తాడు, వారి పనిని ప్రతిబింబిస్తాడు, విజయాలను పంచుకుంటాడు, స్వీయ-అవగాహన, జవాబుదారీతనం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడానికి సవాళ్లను చర్చిస్తాడు. దీని ప్రయోజనాలు బాధ్యత, స్వీయ ప్రతిబింబం, బహిరంగంగా మాట్లాడటం వంటి క్లిష్టమైన జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ విద్యాసంస్థల డిప్యూటీ జనరల్ మేనేజర్ (డి.జి.ఎమ్) వెంకటరమణారెడ్డి ఏ.జి.ఎమ్ చైతన్య రావు, రీజనల్



ఇంచార్జ్ సత్యం రావు లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ క్రాంతి కుమార్, ఈ-కిడ్జ్ కోఆర్డినేటర్ రవళి ప్రియ ఈ-కిడ్జ్ వైస్ ప్రిన్సిపల్ గోనె మమత, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు ఖర్జూర విరాళం

కల్వకుర్తి ఫిబ్రవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం తో కడ్తాల్, ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి, కల్వకుర్తి, వెల్దండ మండలాల వ్యాప్తంగా, దాదాపు 3,600కు పైగా ముస్లిం మైనారిటీ కుటుంబాలకు ఖర్జూర పండ్లను అందించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ మాసం శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ఉపవాసాలు ఆధ్యాత్మిక సాధనకు దారితీస్తాయని, ప్రేమ, కరుణ, దానం వంటి విలువలను ఆచరించడం రంజాన్ గొప్పతనమని అన్నారు. అలాగే, ఈ కార్యక్రమం ద్వారా మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం తనవంతు తోడ్పాటును ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, రఘు, లింగం, గణేష్, యాదయ్య, విజయ్, శ్రీపతి, శేఖర్, నాగిళ్ళ శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన

### గంగపురం సాయి గౌడ్ కు హార్థిక శుభాకాంక్షలు తెలిపిన

### గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, రాచకొండ రాచప్ప సమితి నాయకులు

### సూరపల్లి వెంకటేష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండలం నూతనంగా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన గంగపురం సాయి గౌడ్ కి హార్థిక శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు శాలువా కప్పి సన్మానించిన నారాయణపురం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, రాచకొండ రాచప్ప సమితి నాయకులు సురపల్లి వెంకటేష్,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్, బైకని నరేందర్ యాదవ్,దేశగోని కృష్ణ గౌడ్,సింగం కృష్ణ,తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు



## ప్రొఫెసర్ కాశీం పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### మాదిగ స్టూడెంట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు తప్పెట్ల ప్రవీణ్ కుమార్ మాదిగ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 5: ఉద్యమాల ప్రొఫెసర్ కాశీం పై కొందరు మంద కృష్ణ అనుచరులు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ పేరు మీద విమర్శలు చేయడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మాదిగ స్టూడెంట్ ఫోరమ్ (ఎంఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు తప్పెట్ల ప్రవీణ్ కుమార్ మాదిగ తీవ్రంగా ఖండించారు.గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై ప్రొఫెసర్ కాశీం నిజాయితీ, ఉద్యమపరమైన నిబద్ధత ప్రజలకు, విద్యార్థి యువతకు బాగా తెలుసన్నారు. అలాంటి వ్యక్తిపై నిందలు వేయడం సూర్యునిపై ఉమ్మేసినట్లేనని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మాదిగ ఉద్యోగులు కలిస్తే దాంట్లో తప్పేముందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి స్థానంలో మరెవరైనా ముఖ్యమంత్రి ఉన్నా ఎస్సీ వర్గీకరణ అమలు జరిగి ఉండేదా అనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు.ప్రొఫెసర్ కాశీం ఉద్యమాన్ని చీల్చే కుట్ర చేస్తున్నారని కొందరు ఆరోపించడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. గతంలో అనేక సందర్భాల్లో మంద కృష్ణకు మద్దతుగా ప్రొఫెసర్ కాశీం నిలబడ్డ విషయాన్ని మరవకూడదని సూచించారు.గత ఎన్నికల్లో బీజేపీతో కలిసిన తరువాత మంద కృష్ణ మాదిగ ప్రజల్లో, ముఖ్యంగా మాదిగ మేధావుల్లో విశ్వాసం కోల్పోయారని పేర్కొన్నారు. తనకు తగ్గుతున్న ప్రజాభిమానాన్ని కప్పిపుచ్చుకోవడానికి మచ్చలేని ప్రొఫెసర్ పై ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు.ప్రొఫెసర్ కాశీంపై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని




మంద కృష్ణ అనుచరులను డిమాండ్ చేశారు.

# పోలీసుల నిర్బంధ మరణంలో కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలి

## డి.బి.ఎస్.ఏ రాష్ట్ర సమన్వయకర్త జంగిలి దర్శన్



సికింద్రాబాద్, మార్చి 5 (వార్త మిర్రర్): ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఎదుట డి.బి.ఎస్.ఏ ఆధ్వర్యంలో గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు. పోలీసుల నిర్బంధంలో మరణించిన కర్ల రాజేష్ కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డి.బి.ఎస్.ఏ రాష్ట్ర సమన్వయకర్త జంగిలి దర్శన్ మాట్లాడుతూ, కర్ల రాజేష్ మరణానికి కారణమైన పోలీసు అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించి అదుపులోకి తీసుకోవాలని కోరారు. ఘటనపై న్యాయమూర్తి ఆధ్వర్యంలో స్వతంత్ర న్యాయ విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై పూర్తి బాధ్యత వహించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించి, ఒక కుటుంబ సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.నిర్బంధ మరణాల నివారణ కోసం ప్రత్యేక పర్యవేక్షణ మండలి ఏర్పాటు చేయాలని, పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలను పారదర్శకంగా అమలు చేసి ప్రజా పర్యవేక్షణకు అవకాశం కల్పించాలని సూచించారు. దళితులపై జరుగుతున్న అణచివేతలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. "ఒక నిరపరాధి ప్రాణం కోల్పోవడం కేవలం ఒక కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికి జరిగిన అన్యాయం. రాజేష్‌కు న్యాయం జరగాలంటే చట్టం తన బాధ్యతను నిర్వర్తించాలి. బాధ్యులు ఎంత పెద్దవారైనా కఠినంగా శిక్షించబడాలి" అని ఆయన స్పష్టం చేశారు. కర్ల రాజేష్ కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు మోగిలిపాక నవీన్, ఓయూ స్కాలర్ నిషాంత్ పాల్గొన్నారు.

# నవోదయ స్కూల్ అకాడమీక్ ల్యాండ్ ఇన్స్పెక్షన్ చేసిన బీజేపీ నేతలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి 5

జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం "కమల నిలయంలో" నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ... థాంక్యూ డా. బోగా శ్రావణి.. వేడి ఎక్కువ ఉంటే ప్రతిసారి నేనొస్తా. నవోదయ స్కూల్ అకాడమీక్ స్టార్ట్ అయిందో సాకర్ గేమ్స్ కి వెళ్లడం జరిగింది. ల్యాండ్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. మంచి షేప్ లో ఉంది. కాంగ్రెస్ సీఎం తోని బిజెపి ఎంపీ మాట్లాడింది. కోరుట్ల, నిజామాబాద్ అయింది. జగిత్యాల కు అవుతాలేదు. మర్మం ఎంతో అర్థం కావడం లేదు. 2024 డిసెంబర్ లో 2. 5 నుంచి 5 ఎకరాలు అడుగుతుంది. ప్రపోజ్ చేసినం అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ట్రైనింగ్ ఎట్లుండేది అంటే డాక్టర్ చదివినోడు డాక్టర్ చెయ్యాలి. మాకూ రాజకీయాలు నేరపొద్దు. కేంద్రీయ విద్యాలయం కు 10 ఎకరాలు ఇవ్వడానికి ఏంది ఇబ్బంది. అక్టోబర్ 1 2025 రోజు నవోదయ విద్యాలయాలు సాంక్షన్ అయ్యాయి. ఎమ్మెల్యే కు ఇంట్రెస్ట్ లేదు. ఆయన పొలాలు క్రాషర్ లు ఉన్నాయి. అక్కడ పెట్టాలని కోరిక. అప్పటి ముఖ్యమంత్రి నన్ను మేనేజ్ చెయ్యలేదు. నా చెప్పులను కూడా మేనేజ్ చెయ్యలేక పోయాడు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒప్పుకుంటా లేదు అంటున్నవ్.. నీకోసం నేను అతన్ని తిట్టాలా? రాజకీయము వ్యాపారం అయింది వీళ్లకు. చిల్లర కథలు చేస్తున్నారు. ఇష్యూ చేద్దామని ఓ బ్యాచ్ ని పంపిండ్రు. నా డ్రైవర్ కూడా భయపడదు. నీకూ ఓ పిలగాడు నచ్చితే నీ పార్టీలో జాయిన్ చేస్కో. కోవర్ట్ రాజకీయాలు నడవవు. ఎక్కడిదక్కడ కోసేస్తా కోవర్థుల వల్లనే తెలంగాణ లో ప్రభుత్వం వస్తలేదు. మేము సదువుకోలేదా నీ సిఎం అనుకున్నావా? నేను. శ్రావణి రాజీనామా చెసి బిజెపి లోకి వచ్చింది. మహిళను చూసి నేర్చుకో. మేము పుట్టిందే గ్రూప్ పాలిటిక్స్ లలో.. పుట్టిన నుంచి చూస్తున్న. నేను ఉన్నప్పుడు వచ్చి రాళ్లు వెయ్. సస్పెండ్ అయినా వాళ్ళను 6 ఏళ్ల తర్వాత ఆలోచన చేస్తాం. నాకు ఇవాళ చాలా ఉత్సాహంగా ఉంది. జగిత్యాల కు మరింత ఎక్కువగా వస్తా జగిత్యాల కీ. చల్ గల్ లో 8 ఎకరాలకు పెంచండి. ఉత్తమం కుమారుడు ఒప్పుకోవడం లేదంటే కుదరదు. వారం రోజుల్లో సంక్షన్ చేయండి. స్కూల్ వస్తే మరింత డిమాండ్ పెరుగుతుంది. రాకపోకలు పెరుగుతాయి. నిజాయితీ గా రాజకీయాలు చెయ్యడం నేర్చుకోండి. ఫ్యూచర్ లో బీజేపీ లో చేరే ఆలోచన కూడా ఉంది అతనికి, జాయిన్ అయితే సంతోషం కాకపోతే ఇంకా సంతోషం. నల్లికుట్ల వ్యవహారం చేయకండి. యుద్ధ వాతావరణం గురించి తెలిసిందే..అక్కడ మీ ప్రభుత్వం ఏది చెప్తే అది పాటించండి. హెల్ప్ లైన్ సెంటర్ పెట్టినం. ఇండియన్ పీపుల ఫోరం టోల్ ఫ్రీ పెట్టినం. ఇబ్బంది ఉంటే కాల్ చేయండి. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు వేముల శ్రీనివాస్, నిమ్మల నాగరాజు, సిరిపురం శ్రీలత-శ్రీనివాస్, డా. అనుపు రావు, జగిత్యాల పట్టణ,జిల్లా పదాధికారులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రసాయనాల మీద ఆధారపడకుండా ఘన జీవామృతం రైతులే తయారు చేసుకోవాలి.






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 05

చౌటుప్పల్ రైతు వేదిక నందు రైతులకు ప్రకృతి వ్యవసాయం(నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్)మీద అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కౌన్సిలర్స్ ఉదరి యాదయ్య,ఆలె శ్రీలత చిరంజీవి, విచ్చేయడం జరిగింది. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ రైతులందరూ వాడే విత్తనాలు దేశ విత్తనాలను సేకరించి వాటిని ఉపయోగించవలసిందిగా సేంద్రియ పద్ధతిలో ఒక రైతు 10 గుంటలైన తన ఇంటికి సరిపడా వరి ధాన్యాన్ని పండించవలసిందిగా కోరారు అలాగే పెట్టుబడికి సంబంధించి ఇతర రసాయనాల మీద ఆధారపడకుండా జీవామృతం ఘన జీవామృతం రైతులే తయారు చేసుకుని వాడవల్సిందిగా కోరారు. అలాగే రైతులు యూరియా వాడకం తగ్గించి దాని బదులు వేపపిండి వాడడం వలన వరి పైరు కంకులు మొత్తం ఒకేసారి రావడం చీడపీడల ఉధృతి తగ్గుతుందని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రైతులందరూ పూర్వ పద్ధతులు అనుసరించి వ్యవసాయం చేయాలని కోరారు. తంగడపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకొని రైతులందరూ సేంద్రీయ పద్ధతులను అనుసరించాలని కోరారు. పెద్ద కొండూరు గ్రామానికి సంబంధించిన వాకిటి రజిత రైతు గత పది సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఆమె రైతులతో తన అనుభవాన్ని పంచుకోవడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో రైతులకు భూసార పరీక్ష పత్రాలు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో తంగడపల్లి గ్రామ రైతులు , కృషి సఖీస్, వ్యవసాయవిస్తరణ అధికారులు పాల్గొన్నారు

# 'నాన్న' అని పిలవలేని బాల్యం గణపతి కుమారుడి భావోద్వేగ గాథ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 5

ఒక విప్లవం వెనుక సిద్ధాంతాలు ఉంటాయి. ఒక ఉద్యమం వెనుక రాజకీయ లక్ష్యాలు ఉంటాయి. కానీ ఆ ఉద్యమాల నీడలో కొన్నిసార్లు మనిషి జీవితంలోని అత్యంత మృదువైన భావోద్వేగాలు.. కుటుంబం, తండ్రి, తల్లి, పిల్లల మధ్య బంధం.. నిశ్శబ్దంగా బలి అవుతాయి. మావోయిస్టు అగ్రనేత ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి కుమారుడు ముప్పాల శ్రీనివాసరావు విడుదల చేసిన ఈ భావోద్వేగపూరిత సందేశం ఆ నిజాన్ని మరోసారి మన కళ్లముందు నిలబెడుతోంది. గణపతి కుమారుడు భావాలను యధాతథంగా ఆడియో ద్వారా విడుదల చేసిన ఈ ఆడియోలో వినిపించిన మాటలు ఒక రాజకీయ ప్రకటన కాదు. ఒక సిద్ధాంతపరమైన విమర్శ కాదు. అది ఒక కుమారుడి గుండెల్లో దశాబ్దాలుగా పేరుకుపోయిన నిశ్శబ్ద వేదనకు వచ్చిన స్వరం.

### విప్లవ నేత వెనుక కనిపించని కుటుంబ కథ

గణపతి అనే పేరు భారతదేశంలో మావోయిస్టు ఉద్యమానికి ప్రతీకగా నిలిచింది. అడవుల్లో దశాబ్దాల పాటు సాగిన ఆయుధ పోరాటంలో ఆయన ఒక ప్రధాన నాయకుడిగా ఎదిగారు. కానీ అదే సమయంలో ఒక కుటుంబం.. ముఖ్యంగా భార్య, కుమారుడు.. ఆయన లేకుండానే జీవితం సాగించాల్సి వచ్చింది.కుమారుడు చెప్పిన మాటల్లో ఒక బాధ స్పష్టంగా వినిపిస్తుంది.. "మనం కలిసి ఉంటే బహుశా 'నాన్న' అనే పదం లక్షల సార్లు పిలిచి ఉండేవాడినిడ కానీ ఊహ తెలిసిన తర్వాత ఇప్పుడు మొదటిసారి నాన్న అని సంబోధిస్తున్నాను." ఈ వాక్యం ఒక వ్యక్తిగత బాధ మాత్రమే కాదు. అది విప్లవ రాజకీయాల వెనుక దాగి ఉన్న మానవీయ ఖాళీని ప్రతిబింబిస్తుంది. ఒక నాయకుడి విజయాలు, ఆయన నిర్మించిన రాజకీయ సామ్రాజ్యం ఎంత గొప్పదైనా, తన కుమారుడికి తండ్రిగా ఉండలేకపోయిన వాస్తవం మాత్రం మారదు.

### తల్లి కన్నీళ్లలో పెరిగిన బాల్యం

ఈ సందేశంలో అత్యంత హృదయాన్ని కదిలించే అంశం తల్లి గురించి చెప్పిన మాటలు. గణపతి అడవుల్లో విప్లవ పోరాటం కొనసాగిస్తుండగా, ఆయన భార్య సమాజానికి ఎదురుపడలేక ఇంటి గడప దాటకుండా జీవించిందని కుమారుడు చెప్పడం ఒక తీవ్రమైన సామాజిక వాస్తవాన్ని వెలుగులోకి తెస్తుంది. తండ్రి లేకపోవడం వల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, తన బాధను మరిచిపోయి కుమారుడిని పెంచిన తల్లి కథ వేలాది కుటుంబాల కథను గుర్తు చేస్తుంది. విప్లవం, ఉద్యమం, సిద్ధాంతం అనే పెద్ద పదాల వెనుక, ఒక మహిళ జీవితమంతా నిశ్శబ్దంగా కన్నీటితో నిండిపోవడం కూడా ఒక నిజమే.

### సిద్ధాంతాన్ని ప్రశ్నించని కుమారుడు

ఈ సందేశంలో మరో విశేషం ఏమిటంటే.. కుమారుడు తన తండ్రి ఎంచుకున్న మార్గాన్ని నేరుగా విమర్శించలేదు. "మీరు ఎంచుకున్న సిద్ధాంతాన్ని ప్రశ్నించడం లేదు" అని చెప్పడం ద్వారా ఆయన తన తండ్రి ఆత్మార్పణను గౌరవించినట్టే కనిపిస్తుంది. ఇది ఒక పరిపక్వతను చూపుతుంది. విప్లవ పోరాటం అంటే త్యాగాలు, ప్రాణనష్టాలు, కుటుంబాల నుండి దూరం.. ఇవన్నీ సహజమని ఆయన అంగీకరిస్తున్నాడు. అదే సమయంలో, ఆ త్యాగాల వెనుక మిగిలిపోయిన బాధను కూడా దాచిపెట్టలేదు.



### మారుతున్న కాలం మారుతున్న పోరాట రూపాలు

ఈ సందేశంలో ఒక కీలకమైన ఆలోచన కూడా ఉంది. ఒకప్పటి పరిస్థితులతో పోల్చితే ఇప్పుడు సమాజంలో చాలా మార్పులు వచ్చాయని కుమారుడు చెబుతున్నాడు. నేటి యువతలో ఉన్న అవగాహన, ప్రపంచంతో అనుసంధానం, కొత్త అవకాశాలు.. ఇవన్నీ కొత్త మార్గాలను సూచిస్తున్నాయని ఆయన భావిస్తున్నాడు. అడవుల్లో ఆయుధాలతో సాగిన పోరాటం కంటే, నేటి కాలంలో జ్ఞానం, అనుభవం, మార్గదర్శకత్వం ద్వారా సమాజాన్ని మార్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన సూచిస్తున్నాడు. ఇది ఒక వ్యక్తిగత విజ్ఞప్తి మాత్రమే కాదు. అది ఒక తరం నుంచి మరో తరానికి వచ్చిన ఆలోచనా మార్పు.

### ఒక లేఖడ ఒక కాలపు ప్రతిబింబం

ఈ ఆడియో సందేశం ఒక కుమారుడు తన తండ్రికి రాసిన భావోద్వేగపూరిత లేఖలా అనిపిస్తుంది. కానీ అది అంతకంటే ఎక్కువ. అది మావోయిస్టు ఉద్యమం వంటి దీర్ఘకాలిక రాజకీయ పోరాటాల మానవీయ మూల్యాన్ని గుర్తు చేసే ఒక కదిలించే పత్రం. విప్లవాలు చరిత్రను మార్చవచ్చు. కానీ కొన్ని సందర్భాల్లో ఆ చరిత్ర మార్పు కోసం చెల్లించాల్సిన త్యాగం కుటుంబాలే అవుతాయి..గణపతి కుమారుడి ఈ మాటలు ఒక వ్యక్తిగత కథ మాత్రమే కాదు. అది ఒక ఉద్యమం, ఒక తరం, ఒక కుటుంబం.. ఈ మూడింటి మధ్య ఉన్న సంక్లిష్టమైన సంబంధాన్ని మన ముందుంచే భావోద్వేగపూరిత సాక్ష్యం. చివరగా ఆయన చెప్పిన మాటలు ఒక ఆశను వ్యక్తం చేస్తాయి.. తన తండ్రి వంటి అనుభవం, విజ్ఞానం దేశ నిర్మాణానికి ఉపయోగపడితే ఒక కొత్త నవభారతం నిర్మాణం సాధ్యమవుతుందని. అది ఒక కుమారుడి అభిలాష మాత్రమే కాదు. ఒక విప్లవం తర్వాత వచ్చే శాంతి గురించి చెప్పే ఆశ కూడా.

**(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి,)**



## గాంధీనగర్‌లో దొంగతనం: 10 తులాల బంగారం అపహరణ

## గాంధీనగర్ లో పట్టపగలే దొంగతనం.

దేవరకొండ మార్చి 05 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణం గాంధీనగర్‌లో దొంగలు హల్‌చల్ చేశారు. శతవేలి శ్రీనివాసరావు, లీలారాణి దంపతుల ఇంట్లోకి చొరబడిన దుండగులు.. బీరువాలో ఉన్న 10 తులాల బంగారం (దేవరకొండ గోల్డ్) రూ.25,000 నగదును ఎత్తుకెళ్లారు. తమ సొమ్ము పోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



## చందంపేట మాదిగ దండోరా కరపత్ర ల ఆవిష్కరణ

చందంపేట మార్చి 05 వార్త మిర్రర్::చందంపేట మండల కేంద్రంలో ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ చందంపేట మండల అధ్యక్షుడు కొండ్రపల్లి నాగేష్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 30న ఇంద్ర లిపార్క్ లో జరిగే నిరాహార దీక్షకు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. అలాగే 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం వేలాది మంది త్యాగాలు అలుపెరుగని ఆశయాల ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ నవతీరం చేసుకున్నది ఎస్సీ వర్గీకరణ విషయంలో విజయం సాధించినప్పటికీ యావత్ మాదిగ సమాజం నిరంతరం ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ ఎఫ్ దేవరకొండ అధ్యక్షులు కొండ్రపల్లి నగేష్ మాదిగ, పగిడిమర్రి రవీందర్ మాదిగ, కొండ్రపల్లి సత్యనారాయణ మాదిగ, కొండ్రపల్లి వెంకటయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు సరిచేయకుండా చలానాలు ఎందుకు?

## బీసీవై పార్టీ రాష్ట్ర పిఏ సీ సభ్యుడు చిలకల శ్రీనివాస్ యాదవ్..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 05

చౌటుప్పల్ పట్టణంలో ప్రస్తుతం హైవే రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్ర మయ్యాయి. రహదారులు సరిగా లేకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం, తగినంత ట్రాఫిక్ సిబ్బంది లేకపో వడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ లేదని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించారని ఫోటోలు తీసి చలానాలు విధించడం సరైంది కాదని బి సి వై పార్టీ రాష్ట్ర పి ఎ సి సభ్యుడు చిలకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.రోడ్ల పనులు పూర్తికాకపోవడం వల్ల స్థానిక వ్యాపారులు, కిరాణా దుకాణాలు, కూరగాయల వ్యాపారులు తమ వ్యాపారాలు సాగించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.చౌటుప్పల్ లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు తగినంత ట్రాఫిక్ సిబ్బంది నియామకంరోడ్ల పక్కన పార్కింగ్ నియంత్రణట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటురోడ్ల పనులు త్వరగా పూర్తి చేయడంవంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మరియు ట్రాఫిక్ పోలీస్ అధికారులను కోరారు.రోడ్లు పూర్తిగా సరిగా తయారయ్యే వరకు చలానా నిబంధనలను సడలించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీసీ వై పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.






# అధికారులకు ఘనంగా సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 5జగిత్యాల లో గురువారం రోజున అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో డిసిఓ మనోజకుమార్ ను కలిసి రావలిసిన వడ్ల కమిషన్ గురించి ప్రస్థావించడం జరిగింది. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ను కలిసి ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ మిల్లు గురించి అప్లికేషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం డీసీఓ మనోజకుమార్ ని, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ని శాలువాతో ఘనంగా సత్కరించడమైనది. ఈ కార్యక్రమం లో అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్స్ పుప్పాల రాజారెడ్డి, ఎంబారి వెంకటేష్, అత్తినేని రాజన్న, తిరుమల శంకర్ సీఈఓ రాకేష్ పాల్గొనడశీ జరిగింది.